

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నల్గొండ
యాదాద్రి
సూర్యాపేట

ఆదివారం 06, జూలై 2025 పేజీలు - 8


## 2.8 లక్షలు రూపాయల విలువ గల పది కేజీల గంజాయి పట్టివేత

### రెండు సెల్ ఫోన్స్ సీజ్, ఇద్దరు అరెస్టు రిమాండ్

### వివరాలు వెల్లడించిన ఎస్పీ నర్సింహం



కోదాడ, మేజర్‌న్యూస్ : నిషేధిత గంజాయిని కోదాడ రూరల్ పోలీసులు దొరకుంట సమీపంలో శనివారం పట్టుకున్నారు. జిల్లా ఎస్పీ నరసింహం వివరాల ప్రకారం ఒడిస్సా రాష్ట్రం నుండి గంజాయి కొనుగోలు చేసి కోదాడలోని దొరకుంట గ్రామ శివారులో దాచిపెట్టినట్లు తెలిపారు. నమ్మదగిన సమాచారం మేరకు జిల్లా సిసిఎస్ కోదాడ రూరల్ పోలీసులు దాడినిర్వహించి 10 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. గంజాయి విలువ రూ.2.80 లక్షలు ఉంటుందని 2 సెల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. సమావేశంలో డిఎస్పి శ్రీధర్ రెడ్డి గ్రామీణ పోలీసులు పాల్గొన్నారు.

## విపత్తుల నిర్వహణకు నల్గొండ జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉంటుంది



### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ జిల్లా బ్యూరో**

విపత్తుల నిర్వహణకు నల్గొండ జిల్లా యంత్రాంగం ఎల్లప్పుడూ సంసిద్ధంగా ఉంటుందని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి జాతీయ విపత్తుల నిర్వహణ అథారిటీ అధికారులకు తెలిపారు. శనివారం జాతీయ విపత్తుల నిర్వహణ అథారిటీ అధికారుల బృందం జాయింట్ అడ్వైజర్ నావెల్ ప్రకాష్, అండర్ సెక్రెటరీ అభిషేక్ బీస్వాల్, వసీం ఇక్బాల్‌ల బృందం రాష్ట్ర విపత్తుల నిర్వహణ అధికారి గౌతమ్ ఆధ్వర్యంలో ఒక రోజు నల్గొండ జిల్లా పర్యటనలో భాగంగా జిల్లా కలెక్టర్‌ను జిల్లా కలెక్టర్ చాంబర్లో మర్యాదపూర్వకంగా కలిశారు. జాతీయస్థాయిలో విపత్తుల నిర్వహణ అథారిటీ ఉన్నట్లుగానే జిల్లా స్థాయిలో జిల్లా విపత్తుల నిర్వహణ అథారిటీని ఏర్పాటు చేశామని, ఇందులో అన్ని శాఖల అధికారులను భాగస్వామ్యం చేసినట్లు కలెక్టర్ వెల్ల డించారు. వివిధ సందర్భాలలో వచ్చే విపత్తులను ఎదుర్కొనేందుకు జిల్లా యంత్రాంగాన్ని సంసిద్ధం చేయడం జరిగిందని, ప్రత్యేకించి వడదెబ్బ, వరద లు, తుఫానులు, ప్రమాదాలు, తదితర సమయాల లో తీసుకోవాల్సిన చర్యలపై ఇదివరకే సమావేశా లు నిర్వహించినట్లు ఆమె వెల్లడించారు. నల్గొండ జిల్లా తుఫాను,వరదలు, తదితర ప్రకృతి వైపరీత్యాల పరిధిలో లేనప్పటికీ ఒకవేళ విపత్తులు సంభవిస్తే ఆయా సమయాల్లో ఎలా స్పందించాలో ప్రణాళిక ఉన్నట్లు చెప్పారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ పవర్ మాట్లాడుతూ పోలీస్ తరపున జిల్లాలో 12వ పోలీస్ బెటాలియన్ ఉందని, ఒక కంపెనీ దళాలు (సుమారు 80 నుండి 100 మంది)కి విపత్తు నిర్వహ ణపై శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా జాతీయ విపత్తుల నిర్వహణ అథారిటీ జాయింట్ అడ్వైజర్ నావెల్ ప్రకాష్ మాట్లాడుతూ జాతీయ విపత్తుల నిర్వహణ అథారిటీ కింద 2021లో ఆపదమిత్ర వలం టీర్ల వ్యవస్థను ఏర్పాటు చేయడం జరిగిందని, అన్ని జిల్లాలలో ఆపదమి త్రలను ఏర్పాటు చేస్తున్నామని, అంతేకాక విపత్తుల సమయంలో అవసరమైన రిసోర్సెస్ ఏర్పాటు చేస్తున్నామని, ఆపద మిత్రుల శిక్షణ, విపత్తుల్లో వారు తీసుకోబోయే చర్యలపై అవసరమైన సహాయం అందజేస్తున్నట్లు వెల్లడించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, ఆర్‌డిఓ వై.అశోక్ రెడ్డి, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## విపత్తుల నివారణ అందరు బాధ్యత

### జాతీయ విపత్తుల నిర్వహణ అథారిటీ జాయింట్ అడ్వైజర్ నావల్ ప్రకాష్






**ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో**

విపత్తుల నిర్వహణ అందరి బాధ్యత అని జాతీయ విపత్తుల నిర్వహణ అథారిటీ జాయింట్ అడ్వైజర్ నావల్ ప్రకాష్ అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయం లోని సమావేశ మందిరంలో జాతీయ విపత్తుల నిర్వహణ అథారిటీ కింద ఏర్పాటైన ఆపదమిత్ర వాలంటీర్లు, జిల్లా అధికారులతో చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వరదలు, తుఫాన్లు, భూకంపాలు, ప్రమాదాలు తదితర విపత్తులు సంభవించినప్పుడు జాతీయ విపత్తు నిర్వహణ బృందం, రాష్ట్ర విపత్తు నిర్వహణ బృందాలు అక్కడికి చేరుకునే లేపే సహాయకరంగా ఉండేందుకుగాను అన్ని జిల్లాలలో ఆపద మిత్రుల ను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ముందుగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా నల్గొండ జిల్లాలో ఆపద మిత్రుల నియామకం, శిక్షణ కార్యక్రమాలు, చేపట్టిన వివిధ రకాల అవగాహన కార్యక్రమాలపై డిఆర్డిఓ శేఖర్ రెడ్డి జాతీయ విపత్తు నిర్వహణ అథారిటీ బృందానికి వివరించారు. అనంతరం నావల్ ప్రకాష్ మాట్లాడుతూ ఆపదమిత్రలు ప్రత్యేకంగా వారి గ్రామాల్లోనే కాకుండా దగ్గర్లోని గ్రామాల్లో సైతం విపత్తు సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని చెప్పారు. మరోసారి జిల్లాలో ఒకరోజు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు. ముఖ్యంగా విపత్తుల నిర్వహణలో తనను మిగతా 3లో

## మెను అమలు పర్చాలి..

### సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాలలను తనిఖీ చేసిన జిల్లా అదనపు కలెక్టర్

సూర్యాపేట కలెక్టరేట్, మేజర్‌న్యూస్ : విద్యార్థులకి మెను ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు తెలిపారు. శనివారం సూర్యాపేట మండలం బాలెంలలోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్, ఇంటర్, డిగ్రీ కాలేజీలను జిల్లా అదనపు కలెక్టర్ పి.రాంబాబు ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ బియ్యం నాణ్యత, అలాగే స్టాక్ వివరాలు, కూరగాయలు, వంట సామాగ్రి పరిశీలించారు. వంట గదుల నందు శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# విపత్తుల నివారణ అందరు బాధ్యత

*(మొదటిపేజీ తరువాయి)*


తాను కాపాడుకుంటూనే ప్రజల ప్రాణాలు ఎలా కాపాడాలో నేర్చుకోవాలని, ఈ విషయాలను వాలంటీర్లు ప్రజలకు తెలియజేయాలని అన్నారు. విపత్తుల నిర్వహణ లో ఆయా ప్రభుత్వ శాఖల బాధ్యతలపై ఆయన మాట్లాడుతూ ప్రతి శాఖ విపత్తుల నిర్వహణకు సంబంధించి ఒక కార్యాచరణ ప్రణాళిక తయారు చేయాలని, నల్గొండ జిల్లాకు సంబంధించి జిల్లా స్థాయి కార్యాచరణ ప్రణాళికను ఈ నెలాఖరు లోగా రాష్ట్ర విపత్తుల నిర్వహణ శాఖ ఆమోదం పొందాలని సూచించారు. ముఖ్యంగా విద్య, వైద్యం, అగ్నిమాపక, పోలీస్, తదితర శాఖలు వారి శాఖలకు సంబంధించి విపత్తుల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వారి వారి శాఖల భాగస్వాముల కు అవగాహన కల్పించాలని చెప్పారు. దేశవ్యాప్తంగా మొత్తం 750 జిల్లాలకు గాను, 700 జిల్లాలలో విపత్తు నిర్వహణ ప్రణాళికలు ఉన్నాయని, తక్కిన జిల్లాలు ఈనెలాఖరులోపు విపత్తు నిర్వహణ ప్రణాళికలు సమర్పించాల్సి ఉందని తెలిపారు. అంతేకాక విపత్తుల నిర్వహణకు సంబంధించి ఆపద మిత్రుల వివరాలన్నింటిని ఇండియన్ డిజాస్టర్ రిసోర్స్ నెట్వర్క్ పోర్టల్ లో ఎప్పటికప్పుడు అప్లోడ్ చేయాలని తెలిపారు. నల్గొండ జిల్లా ప్రకృతి వైపరీత్యాల పరిధిలో లేనప్పటికీ ఒకవేళ విపత్తులు సంభవిస్తే ఎదుర్కొనేందుకు సంసిద్ధంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రత్యేకించి విపత్తులు సంభవించినప్పుడు ఎలా ఎదుర్కోవాలో వాటికి సంబంధించిన నియమాలను రూపొందించాలని చెప్పారు. ఆపద మిత్రులకు సంబంధించిన స్కిల్ మ్యాపింగ్ తయారు చేయాలని, జిల్లా స్థాయిలో జిల్లా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి జిల్లా అత్యవసర ఆపరేషన్ కేంద్రాన్ని నిర్వహించాలని సూచించారు. రాష్ట్ర విపత్తు నిర్వహణ అథారిటీ అధికారి గౌతం మాట్లాడుతూ ప్రత్యేకించి విపత్తు నిర్వహణకై జిల్లా స్థాయిలో ఒక వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేయాలని, ఆపదమిత్ర కార్యకలాపాలను, విపత్తు నిర్వహణపై ఆయా శాఖల వివరాలను ఎప్పటికప్పుడు పోర్టల్‌లో అప్లోడ్ చేయాలని, రాష్ట్రస్థాయిలో విపత్తు నిర్వహణకు సంబంధించి ముఖ్యమైన జిల్లా అధికారులతో టెలిఫోన్ డైరెక్టరీని రూపొందిస్తున్నందున వివరాల ను వెంటనే పంపించాలని, పాఠశాలలు, ఆసుపత్రుల భద్రతకు సంబంధించిన పాలసీలను ఆయా శాఖలు తప్పనిసరిగా అనుసరించాలని, త్వరలోనే నల్గొండ జిల్లాలో విపత్తుల నిర్వహణపై జిల్లా అధికారులకు ఒకరోజు ఓరియెంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లాలో ఆపదమిత్రలు బాగా పనిచేస్తున్నారని, వారికి మూడు విడతలలో శిక్షణ కార్యక్రమాన్ని ఇచ్చామని,విపత్తుల సమయంలో ఆపద మిత్రల సహకారం ఎంతో గొప్పదని, జిల్లాకు సంబంధించిన విపత్తు నిర్వహణ ప్రణాళికను రెండు, మూడు వారాల్లో సమర్పిస్తామని, జిల్లా స్థాయిలో కంట్రోల్ రూమ్ ఉందని తెలిపారు. ఈ సమావేశంలో జాతీయ విపత్తుల నిర్వహణ అథారిటీ అండర్ సెక్రెటరీ అభిషేక్ బీస్వాల్, వసీం ఇక్బాల్, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి సుదేశ్ కుమార్, ఆర్డీవోలు, జిల్లా అధికారులు, ఆపదమిత్ర వాలంటీర్లు, తదితరులు హాజరయ్యారు.

# అసంపూర్తిగా ఉన్న రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలి



మోత్కూర్, మేజర్ న్యూస్: మోత్కూర్ మున్సిపల్ కేంద్రం లో పనకబండ చౌరస్తా నుండి రాజన్న గూడెం వరకు అసంపూర్తిగా ఉన్న రోడ్డు నిర్మాణ పనులను చేపట్టాలని సిపిఐ పట్టణ శాఖ ఆధ్వర్యం లో శనివారం తహశీల్దార్ జ్యోతికి వినతి పత్రం అంద చేశారు. ఈ సందర్భంగా సిపిఐ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి మాట్లాడుతూ పనకబండ చౌరస్తా నుండి రాజన్న గూడెం వరకు ఐదు కోట్ల రూపాయల నిధులతో మంజూరు కాబడిన పనులకు 2024 జనవరి 24న ఎమ్మెల్యే మందుల సామేల్ శంకుస్థాపన చేసినప్పటికీ నేటి వరకు పూర్తికాలేదని,అనేకసార్లు శాసనసభ్యులు మందుల సామెల్ , మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి దృష్టికి తీసుకెళ్లిన పనులు పూర్తి కాలేదని, కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వలన వాహనదారులు గుంతలలో పడిపోయి మరణించడం, గాయాల పాలు కావడం జరిగినదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇట్టి రోడ్డు పనిని పూర్తి చేయించాలని, లేనియెడల సిపిఐ ఆధ్వర్యంలో నిరసన రిలే నిరాహారదీక్షలు చేయనున్నట్లు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ మండల కార్యదర్శి అన్నెపు వెంకట్, గీత పని వారల సంఘం జిల్లా అధ్యక్షులు చాపల అంజయ్య, మండల సహాయ కార్యదర్శి పులకరం మల్లేష్,పట్టణ కార్యదర్శి ఉప్పలయ్య, సహాయ కార్యదర్శి గొలుసుల యాదగిరి, పెండెం వెంకటేశ్వర్లు, తాడూరు లక్ష్మీనర్సయ్య, దోర్న సుందరయ్య పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ



నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ చంద్రశేఖర్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అన్ని రికార్డులను,ఫార్మసీ రూమ్, వ్యాక్సిన్ రూమ్‌లను పరిశీలించి చూశారు. అనంతరం మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని వెంకేపల్లి గ్రామంలో జరుగుతున్న రొటీన్ ఇమ్యునైజేషన్ ప్రోగ్రాంను పరిశీలిం చారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బందికి సమయపాలన పాటించాలని సూచించారు. వారి వెంట డాక్టర్ సందీప్ కుమార్, హెచ్ఏ నాగేష్ ఉన్నారు.

## అశోక చక్రవర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో

# యాస జనతా రెడ్డి జన్మదిన వేడుకలు





నూతనకల్, మేజర్‌న్యూస్ : సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు యాస జనతా రెడ్డి జన్మదిన వేడుకలను అశోక చక్రవర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహంలో ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా వసతి గృహంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అశోక చక్రవర్తి ఫౌండేషన్ అధ్యక్షులు పసుల అశోక్ యాదవ్ మాట్లాడుతూ జనతా రెడ్డి ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, ప్రజాక్షేత్రంలో ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొరివి గంగయ్య యాదవ్, బొల్క సైదులు యాదవ్, మూడ్ మోహన్ నాయక్, లావణ్య శ్రీధర్ నాయక్, ఇరుగు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నేడే మహాత్మ గాంధీ విగ్రహావిష్కరణ

## ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బాలునాయక్

చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండల కేంద్రంలో ఆదివారం నాడు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ విగ్రహావిష్కరణ నిర్వహిస్తున్నట్లు ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఊరే లక్ష్మణ్, చింతపల్లి ఆర్యవైశ్య మహాసభ మండల అధ్యక్షుడు వందనపు ఆంజనేయులు తెలిపారు. ముఖ్యఅతిథిగా దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ వస్తున్నట్లు వారు తెలిపారు. జిల్లా, మండలంలోని ఆర్యవైశ్య సంఘం సభ్యులు అందరు నాయకులు రావాలని కోరారు. ఆర్యవైశ్య సంఘం నాయకులు, తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ హాస్పిటల్‌లో ప్రజలకు ప్రభుత్వం

# మెరుగైన వైద్యం అందించాలి

## అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా డిమాండ్



మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : ఐద్వా రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ప్రభుత్వాసు పత్రిలో ఒక్కరోజు సర్వేలో భాగంగా మిర్యాలగూడ ఏరియా హాస్పిటల్ లో ఐద్వా ఆధ్వర్యంలో సర్వే నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఐద్వా మిర్యాలగూడ టూ టౌన్ కార్యదర్శి నల్లగొండ జిల్లా సహాయ కార్యదర్శి పాదూరు గోవర్ధన, మిర్యాలగూడ వన్ టౌన్ అధ్యక్షురాలు జిల్లా కమిటీ సభ్యురాలు కొంపల్లి కౌసల్య మాట్లాడుతూ రోజుకు వందమంది గర్భిణీ స్త్రీలు ఓపి వస్తున్నారని హాస్పిటల్లో నర్సుల కొరత ఉంది ఐదుగురు నర్సులు అవసరం ఉందనీ సీజనల్ వ్యాధుల దృశ్య అన్ని రకాల మందులను టీకాలను ప్రభుత్వం అందుబాటులో ఉంచాలని అన్నారు.

# ఎమ్మెల్యే చొరవతో ట్రాన్స్‌ఫార్మర్ రిపేర్

## హర్షం వ్యక్తం చేస్తున్న కాలనీవాసులు



మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : మిర్యాలగూడ పట్టణంలోని 20వ వార్డు రెడ్డి కాలనీ లో కోదండ రామాలయం ఎదురుగా ఉన్నటువంటి ట్రాన్స్‌ఫార్మర్ గుడికి వచ్చి పోయే భక్తులకు ఇబ్బందిగా ఉంటూ తరచూ రిపేర్లు వస్తున్నాయని ట్రాన్స్‌ఫార్మర్‌ను మార్చాలని ఆలయ నిర్వహకులు గత పది సంవత్సరాలుగా గత ప్రభుత్వ నాయకులకు పలుమార్లు విన్నవించుకున్నప్పటికీ ఎవరూ పట్టించుకున్న పాపాన పోలేదని శనివారం స్థానిక రెడ్డి కాలనీ కౌన్సిలర్ దేశపు శేఖర్ రెడ్డి అన్నారు. గతంలో ఎన్నోసార్లు గత శాసనసభ్యులకు మా ట్రాన్స్ఫారం సమస్యను విన్నవించుకున్నప్పటికీ వారు మా మాటలు పెడచెవిన పెట్టి నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరించారు. ఈ ట్రాన్స్‌ఫార్మర్ వలన దేవాలయానికి వచ్చే భక్తులకు ఆలయ పూజారికి చాలా ఇబ్బందిగా ఉందని ఎమ్మెల్యే బిఎల్ఆర్‌గా దృష్టికి తీసుకు వెళ్ళగానే వారు వెంటనే స్పందించి విద్యుత్ అధికారులతో మాట్లాడి 15 రోజుల్లోగా ఆ ట్రాన్స్‌ఫార్మర్ పని అయిపోవాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. 20వ వార్డులో ఏ సమస్య వచ్చినా ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వెళ్ళగానే సత్వరమే స్పందించి మమ్ములను కార్యోన్ముఖులను చేస్తున్నందుకు ఎమ్మెల్యేకి మా వార్డు ప్రజల తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 25వ వార్డు ఇన్చార్జి గోదాల జానకి రామ్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు మారుతి వెంకటరెడ్డి, జెర్రిపోతుల నగేష్, భాను, రఘు, శ్రీనివాస్, రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నేరేడుచర్ల,మేజర్‌న్యూస్ః మండల పరిధిలోని దిర్శించర్ల సబ్‌స్టేషన్ పరిధిలో 11కెవి నేరేడుచర్ల టౌన్ 1 ఫీడర్ కింద పాత నేరేడుచర్ల రోడ్డులో వెంకటేశ్వరస్వామి గుడివద్ద యారవ శ్రీనివాస్ బజార్‌లో నూతన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటులో భాగంగా విద్యుత్ పనులు జరుగుతు న్నందున ఆదివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సర ఫరా నిలిపివేయబడుతుందని ఏఈ తెలిపారు. విద్యుత్ సరఫరాలో అంతరాయానికి గృహ,వ్యాపార వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

సూర్య


# ఈనెల 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి



పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, వ్యవసాయ కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను లేబర్ కోడును వ్యతిరేకిస్తూ జూలై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను మండల కేంద్రంలోని జయప్రదం చేయాలని కోరుతూ శనివారం పెన్ పహాడ్ మండలం చీదేళ్ళ గ్రామాలలో ఉపాధి హామీ కూలీలతో ప్రజాసంఘాల నాయకులు ముఖ్య అతిథిగా హాజరైన మడ్డి అంజిబాబు పాల్గొని మాట్లాడారు, ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి గుర్రం గోపాల్ రెడ్డి వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు కొండమీది రాములు ఉపాధి హామీ మెట్లు మరియు కూలీలు గుడిపూరి గోపయ్య వెంకటేశ్వర్లు దేశగాని సోమయ్య బెల్లంకొండ గోపయ్య దేశగాని జయమ్మ కీర్తి వెంకటమ్మ దూదిపాల రవి బాల లింగమ్మ చందా లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

**నల్గొండ :** కేంద్ర ప్రభుత్వము అవలంబిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను




నిరసిస్తూ ఈ నెల 9వ తేదీన జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం నల్లగొండలోని ఏఐటీయూసీ జిల్లా కార్యాలయంలో జరిగిన జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మూడవసారి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికుల పైన రైతుల పైన దాడి తీవ్రతరం చేసిందని, కార్మికులు ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ లుగా తీసుకువచ్చి పెట్టుబడిదారులకు కొమ్ము కాస్తూ కార్మిక వర్గాన్నీ తీవ్రమైన అన్యాయానికి గురి చేస్తున్నారని ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు సంస్థలకు అప్పనంగా అప్పజెబుతున్నారని ఆరోపించారు. కార్మిక సమస్యలు పరిష్కరించడం ఇష్టంలేని కేంద్ర ప్రభుత్వం కార్మికుల పైన రైతుల పైన సామాన్య ప్రజల పైన మోయలేనీ భారం వేస్తున్నారని అన్నారు. మేడే స్ఫూర్తితో సాధించుకున్న 8 గంటల పని దినాన్ని కూడా హరించి 12 గంటల పని దినాన్ని అమల్లోకి తేవాలని చూస్తున్నారని అన్నారు ఒకప్పుడు ఏడుగురుతో యూనియన్ ఏర్పాటు చేసుకునే హక్కును హరించి యూనియన్ ఏర్పాటును అడ్డుకుంటున్నారని గతంలో సుప్రీంకోర్టు సమాన పనికి సమాన వేతనం అమలకు నోచుకోలేదని అన్నారు.నెలకు 26,000 రూపాయలు కనీస వేతనం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ముఖ్యంగా టెలికం రైల్వే ఎల్ఐసి సంస్థలో పోస్టల్ డిపార్ట్మెంటులను ప్రైవేట్ పరం చేయకుండా ప్రభుత్వ పరం చేయాలని అన్నారు. పెరుగుతున్న నిత్యవసర ధరలను అరికట్టాలని సామాన్య ప్రజలకు ధరలు అందుబాటులో ఉండే విధంగా చూడాలని ఏ నిత్యవసర వస్తువు కొనాలన్న విపరీతంగా ధరలు పెరిగాయని ధరలను నియంత్రించి సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా చూడాలని అన్నారు. జులై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని రంగాల కార్మికులు సమ్మెలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. ఈ ఈ సమావేశానికి ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు నూనె రామస్వామి అధ్యక్షత వహించగా ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు కేఎస్ రెడ్డి, ఎండి సయీద్, పానెం వెంకట్రావు, దోటి వెంకన్న జిల్లా సహాయ కార్యదర్శి నూనె వెంకటేశ్వర్లు, బరిగల వెంకటేష్ జిల్లా కోశాధికారి దోనకొండ వెంకటేశ్వర్లు, విశ్వనాధుల లెనిన్ తదితరులు పాల్గొన్నారు.

**మోత్కూర్ :** కేంద్రంలో మూడవసారి అధికారంలోకి వచ్చిన ఎన్‌డిఏ




నాయకత్వంలోని బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాల పట్ల ఈ నెల 9 న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గుండు వెంకటనర్సు పిలుపునిచ్చారు. శనివారం మోత్కూర్‌లో ప్రజా సంఘాల నాయకుల సమావేశం నిర్వహించారు. ఆ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం కార్పొరేట్లకు అనుకూలంగా, మతోన్మాద విదానాలను అవలంబిస్తుందన్నారు. కార్మికులు, కర్షకులు సమరశీల పోరాటల ద్వారా సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి, వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకొచ్చి కార్మికుల హక్కులను హరించే ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. 2025 - 26 బడ్జెట్ లో కార్పొరేట్లకు అనుకూలంగా సామాన్య ప్రజలపై పన్నుల బారాలు మోపి, గుత్త పెట్టుబడి దారులకు, కార్పొరేట్ సంస్థలకు వేలకోట్ల రాయితీ ప్రకటించిందని అన్నారు. స్వామినాదన్ కమిషన్ సిపారసులను అమలు చేయడంలో బీజేపీ ప్రభుత్వం ఘోరంగా విఫమైందని అన్నారు. రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధర చట్టం చేయాలని డిమాండ్ చేశారు. భారత రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను రక్షించుకునేందుకు కార్మిక వర్గం ప్రజా పోరాటలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. సమ్మెలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రైతు సంఘం మండల కార్యదర్శి దడిపల్లి ప్రభాకర్, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు పిట్టల చంద్రయ్య, మత్యకార్మిక సంఘం నాయకుడు వెండి యాదగిరి, మహిళ సంఘం జిల్లా కమిటీ సభ్యురాలు కొంపల్లి ముత్తమ్మ, కేవీపీస్ జిల్లా కమిటీ సభ్యులు కొంపల్లి గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

**చిట్యాల :** కేంద్ర ప్రభుత్వ కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ జులై 9న



జరిపే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ విజ్ఞప్తి చేశారు. చిట్యాల మండల కేంద్రంలో శనివారం నాడు సిఐటియు, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరిపిన సైకిల్ మోటార్ ర్యాలీలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఎన్నో ఏళ్లుగా కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను మోడీ ప్రభుత్వం కాలరాస్తున్నదని ,కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలని ఆందోళన, పోరాటం చేస్తుంటే, ఉన్న కార్మిక చట్టాలను తుంగలో తొక్కుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. రోజు కు ఎనిమిది గంటల పని విధానాన్నికాదని,12 గంటల పని తీసుకు వస్తూ పెట్టుబడి దారులకు, బడా కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా నిర్ణయాలు చేస్తున్నారని విమర్శించారు.సార్వత్రిక సమ్మెలో అన్ని జాతీయ కార్మిక సంఘాలు, రైతు సంఘాలు పాల్గొంటున్నయని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అవిశెట్టి శంకరయ్య,జిట్ట సరోజ, రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఐతరాజు నర్సింహా, జిల్లా కమిటీ సభ్యులు అరూరి శ్రీను, బొబ్బిలి సుధాకర్ రెడ్డి, శీలా రాజయ్య, వివిధ యూనియన్ల నాయకులు నాగయ్య, ఏళ్ల మారయ్య, తిరుపతి, ఏనుగు వెంకట్ రెడ్డి, రుద్రవరం నర్సింహా, గుడిసె లక్ష్మినారాయణ, కోనేటి రాములు, రూపని ఇద్దయ్య,యం డి అజీజ్, కృష్ణ,జడల నర్సింహా, పంది నరేష్, నెలికంటి నర్సింహా, శంభయ్య, వెంకట్రామయ్య, కడగంచి అండాలు, గుడిసె లక్ష్మినారాయణ, బద్దుల రమేష్, బొడ్డు బాబురావు, లింగస్వామి, శంకర్, రమేష్ పాల్గొన్నారు.

**భువనగిరి జిల్లా బ్యూరో**




కార్మిక వర్గ హక్కుల పరిరక్షణకై ఈనెల 9వ తేదీన జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో అన్ని రంగాల కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు బోలగాని సత్యనారాయణ పిలుపునిచ్చారు. శనివారం భువనగిరిలో ఏఐటీయూసీ జిల్లా కౌన్సిల్ సమావేశం సామల శోభన్ బాబు అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశానికి బోలగాని సత్యనారాయణ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ దేశంలో మోడీ ప్రభుత్వం 3వ సారి అధికారంలోకి వచ్చిన తర్వాత మరింత వేగంగా ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తున్నారని, బ్రిటిష్ కాలం నాటి నుండి పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను యధావిధిగా కొనసాగించి, 4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్మిక చట్టాలను సవరణల పేరుతో మారుస్తూ కార్మికుల భవిష్యత్తు అంధకారంలోకి నెట్టుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నూతన వ్యవసాయ చట్టాలు, లేబర్ కోడ్‌లు, లాంటి శాసనాలు తెచ్చి కార్మికులను కట్టు బానిసలుగా చేసే ప్రయత్నాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. ధరల స్థిరీకరణ మరచిపోయి విచ్చలవిడిగా పెట్రోల్ డీజిల్ వంటగ్యాస్ నిత్య జీవిత అవసరాల ధరలు పెంచుతూ ప్రజలపై మోయలేని భారాలు మోపుతున్నారని అన్నారు. ఇలాంటి వినాశనకర విధానాలను ప్రజలు ముక్తకంఠంతో వ్యతిరేకించాలని అన్నారు. కనీస వేతనం ప్రతి కార్మికునికి రూ 26000 ఇవ్వాలని, ఈ. ఎస్. ఐ మరియు పి.ఎఫ్ వర్తింపజేయాలని, కనీస పెన్షన్ 5000 ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. దేశవ్యాప్త సమ్మెతో మోడీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం డి ఇమ్రాన్, కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు నాయకులు పల్లె శ్రీనివాస్, సల్వాద్రి రవీందర్, దుబ్బాక సంజీవ, బాగుల వసంత, ముంతాజ్ బేగం, దాసరి లక్ష్మయ్య, మూల పోచయ్య, గౌరవంతుల శ్రీనివాస్, గొరిగే శంకరయ్య, సంధ్య, లక్ష్మి, మడుగుల స్వామి, పురుగుల రవి, తదితరులు పాల్గొన్నారు.

**నేరేడుచర్ల :** ఈ నెల 9వ తేదీన దేశ వ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెను విజయ వంతం చేయాలని టియూసిఐ జిల్లా కార్యదర్శి సయ్యద్ హుస్సేన్ కార్మికులను కోరారు. శనివారం పట్టణంలో



సార్వత్రిక సమ్మెకు సంబంధించిన పోస్టర్‌ను ఆయన టియూసిఐ నాయకులతో కలసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా హుస్సేన్ మాట్లాడు తూ కేంద్ర ప్రభుత్వం కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను కాలరాస్తుం దన్నారు. కార్యక్రమంలో షేక్ రజాక్, బైరం ఆనంద్, దేవయ్య, తాలూరి లక్ష్మయ్య, నాశయ్య, కట్ట దేవయ్య, తాళ్లూరి రంగయ్య, గడ్డి శాంతయ్య, విజయ్ పాల్గొన్నారు.

## గెజిటెడ్ అధికారుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

### టీజీవో రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాసరావు

యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్టలో పట్టణంలోని సౌభాగ్య రిసార్ట్ నందు తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం మీడియా సమావేశం. యాదాద్రిభువనగిరి జిల్లా నందు రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ ఏ. సత్యనారాయణ సమావేశాన్ని ప్రారంభించగా ఈ సమావేశంలో తెలంగాణ గెజిటెడ్ అధికారుల కేంద్రసంఘ కార్యవర్గం, తెలంగాణ 33 జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు, సచివాలయం, హైదరాబాద్ సిటీ అధ్యక్ష, కార్యదర్శులతో పాటు తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం 106 శాఖల పోరమ్స్ అధ్యక్ష, కార్యదర్శులు మహిళా విభాగం కార్యవర్గం పాల్గొన్నారు. రాష్ట్రములో 80 వేల ఉద్యోగుల సంఘం, 106 డిపార్ట్ గల పెద్ద సంఘం మాదీ. కొత్తగా206 సంఘాలతో జేఏసీ సంఘం ఏర్పాటు చేసుకున్నాము.50 డిమాండ్ లతో ప్రభుత్వం ముందు మా సమస్యలు, విషయాలు ఉంచాం. గ్రీన్ ఛాలెంజ్లో పెండింగ్ లో ఉన్న బిల్స్ మాకు చెల్లించాలని ప్రభుత్వమును



కోరుతున్నాము. 2015 లోఇచ్చిన ప్రభుత్వం హామీల ప్రకారం ఇంకా అదే కొనసాగుతోంది. కాలం చెల్లిన జీవోలతో ప్రభుత్వము వెళ్లదీస్తున్నది.ఉద్యోగుల పట్లహెల్త్ కార్డ్ విషములో నిర్లక్ష్యం వహిస్తే కార్యచరణ చేపడుతాము.పీఆర్ సీ రిపోర్ట్ తెప్పించుకొని మాడిమాండ్లను రెండవ పీర్సీనీ అమలు నెరవేర్చాలి.గత ప్రభుత్వం మా సమస్యలను పట్టించుకోలేదు. పదవి విరమణ పొందిన అధికారులను తిరిగి సర్వీస్ లోకి తీసుకోరాదని ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఈ సమావేశంలో గెజిటెడ్ అధికారుల సంఘం నాయకులు, వివిధ జిల్లాల ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# 42 శాతం బీసీ రిజర్వేషన్లు అన్ని పార్టీలు బాధ్యత వహించాలి

**- దుడుకు లక్ష్మీనారాయణ - రిజర్వేషన్ల అమలుకై ఉద్యమించి, కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తేవాలి**

**- రౌండ్ టేబుల్ సమావేశంలో డిమాండ్**





నల్గొండ, మేజర్‌న్యూస్ : 42 శాతం బీసీ రిజర్వేషన్ల అమలుకు అన్ని పార్టీలు బాధ్యత వహించాలి. రిజర్వేషన్లు అమలుకై ఐక్యంగా ఉద్యమిద్దాం. విద్యా ఉద్యోగ స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్లు సాధించుకోవడానికి బీసీలందరం ఐక్యంగా ఉద్యమిద్దమని బీసీ సంక్షేమ సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షులు దుడుకు లక్ష్మీనారాయణ అన్నారు. శనివారం స్థానిక నల్లగొండ పట్టణంలోని యాదవ భవనంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుకై బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా దుడుకు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ కుల గణనను సాధించుకున్నట్లు బీసీలుగా 42 శాతం రిజర్వేషన్లను కూడా సాధించుకోవడానికి తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం వెంట పడాల్సిన సందర్భం ఆసన్నమైందన్నారు. తెలంగాణ ప్రభుత్వం శాసనసభలో తీర్మానం చేసి చేతులు దులుపుకోకుండా తక్షణమే ఢిల్లీకి అఖిలపక్షాన్ని తీసుకెళ్లి కేంద్రంపై ఒత్తిడి పెంచాలన్నారు. బారాస పార్టీ బాధ్యత తీసుకొని 42 శాతం రిజర్వేషన్ల అమలుకై తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు. అంతేగాని ప్రకటనలకు పరిమితం కావొద్దు అన్నారు. బిజెపి పార్టీ తెలంగాణ నేతలు కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి మెప్పించి తొమ్మిదవ షెడ్యూల్లో రిజర్వేషన్ అంశాన్ని చేర్చేలా తీవ్రంగా ప్రయత్నించాల్సి ఉందని పేర్కొన్నారు. ఇదే సందర్భంలో జనగణనలో కులగణన చేస్తామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించడాని స్వాగతిస్తున్నామని చెబుతూ 42 శాతం రిజర్వేషన్లు అమలు కావడానికి సహకరించాలని కోరారు. తెలంగాణ హైకోర్టు సెప్టెంబర్ 30 లోపు స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాలని తీర్పు చెప్పినందున బహుజన వర్గాలు గ్రామస్థాయి నుండి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఉద్యమించడానికి కార్యచరణను రూపొందించుకొని ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా 42 శాతం రిజర్వేషన్ల అమలుపై తీవ్రంగా ప్రయత్నించాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మిర్యాల యాదగిరి, టిఆర్ఎస్ నాయకులు పంకజ్ యాదవ్, టిడిపి నాయకులు ఎల్.వి.యాదవ్, బిజెపి రాష్ట్ర నాయకులు పిల్లి రామరాజు యాదవ్, ఎంబీసీ రాష్ట్ర అధ్యక్షులు కొండూరు సత్యనారాయణ, వంగూరు నారాయణ, పందుల సైదులు, మాధగోని బిక్షపతి గౌడ్, పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులుపొట్టబత్తుల సత్యనారాయణ, బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు చిరబోయిన బాలాజీ యాదవ్, మేరు సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు కొక్కు మోహన్, రజక సంఘం జిల్లా అధ్యక్షులు ఆమంచి అంజయ్య, బత్తుల శ్రీనివాస్, జర్నలిస్టు నాగరాజు మల్లెబోయిన సతీష్ యాదవ్, గద్దె నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## బీఎల్ఎలకు శిక్షణ కార్యక్రమం

**తహశీల్దార్ పి.శ్రీనివాస్**





గుర్రంపోడ్, మేజర్‌న్యూస్ : ఎన్నికల విధులను సమర్ధవంతగా నిర్వర్తించాలని తహశీల్దార్ పి.శ్రీనివాస్ సిబ్బందికి సూచించారు. శనివారం మండల కేంద్రంలోని మోడల్ స్కూల్లో బీఎల్ ఎలకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులు, సిబ్బంది ఎలాంటి ఒత్తిడికి లోనూ కావొద్దన్నారు. బూత్ స్థాయి అధికారులు సమన్వయంతో ముందుకు సాగాలన్నారు.ఇంటింటికీ తిరుగుతూ ఓటర్ కార్డును పరిశీంచాలన్నారు. అంతకు ముందు మాస్టర్ ట్రైనర్లు బాలు,దేవేందర్ ఎన్నికల పత్రాలపై బీఎల్ఎలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో నాయబ్ తహసీల్దార్ మహ్మద్ ఫరీదుద్దీన్,ఆర్ఎలు నజీర్,హకీం,జూనియర్ అసిస్టెంట్లు గోవర్ధన్, సందీప్, రామకృష్ణ, యాదగిరి, రాంరెడ్డి, వెంకటకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## జులై 7న మాదిగల మహామేళ సభను విజయవంతం చేయాలని కరపత్ర ఆవిష్కరణ



చండూరు, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలో వాల్ పోస్టర్ కరపత్రాలు విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ నల్గొండ జిల్లా కన్వీనర్ నారపాక అంజి మాదిగ హాజరై మాట్లాడుతూ దండోరాకు పురుడు పోసిన ఇదుముడికి పాదాభివందనం అని మాదిగ జాతి మరియు ఉప కులాల ఐక్యత చాటి చెప్పాలని మాదిగ అమరవీరులు త్యాగఫలమే దండోరా ఉద్యమాన్ని సమాజంలో గౌరవాన్ని నిలబెట్టిందని రేపు జరగబోయే ఆంధ్రప్రదేశ్ ఒంగోలులో జరిగే కార్యక్రమానికి మాదిగలు మరియు ఉపకులాలు పెద్ద ఎత్తున హాజరై మాదిగల మహామేళ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మునుగోడు ఇంచార్జ్ పూదరి సైదులు మాదిగ మంగి మహేష్ మాదిగ చండూరు మండల ఇన్చార్జి కుర్పాటి యాలాద్రి మాదిగ తిప్పర్తి యాదగిరి మాదిగ విద్యార్థి నాయకులు నియోజకవర్గం నారపాక లక్ష్మణ్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## భువనగిరి రోటరీ క్లబ్స్ చే జిల్లా కలెక్టర్ కార్యాలయంలో

# ఉచిత మెగా వైద్య శిబిరము





**భువనగిరి జిల్లా బ్యూరో**

శనివారం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కార్యాలయ ఉద్యోగులకు మరియు పరిసర ప్రజలకు ఉచిత మెగా వైద్య శిబిరము యశోద హాస్పిటల్ వారి సౌజన్యంతో రోటరీ క్లబ్ వారు ఏర్పాటు చేసినారు. ఈ కార్యక్రమానికి భువనగిరి రోటరీకిల అధ్యక్షులు పలుకుల నాగేశ్వరరావు అధ్యక్షత వహించగా, ముఖ్యఅతిథిగా గౌరవనీయులు హనుమంతరావు జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఆ తర్వాత అడిషనల్ కలెక్టర్లు వీరారెడ్డి, భాస్కరరావు, డిఆర్డి అధికారి నాగిరెడ్డి, డిఎం అండ్‌హెచ్ఓ కార్యదర్శి తవిటి వెంకట నారాయణ, అసిస్టెంట్ గవర్నర్ జగదీశ్వర్ 31 50 డిస్ట్రిక్ట్ గవర్నర్ నామిని శ్రీ హరిహర ప్రసాద్ స్థాపక సభ్యులు, శెట్టి బాలయ్య యాదవ్ ప్రకాష్ రెడ్డి తెంపళ్ల బుచ్చిరెడ్డి, మాజీ అధ్యక్షులు కలిపి నరసింహారావు మాజీ కార్యదర్శి కూచిపట్ల సత్యనారా యణ రెడ్డి, వందర్ శ్రీనివాసరావు, రోటే రోటరీ సభ్యులు పాల్గొన్నారు. యశోద హాస్పిటల్ కు చెందిన పదిమంది వైద్యుడు వైద్యుల బృందం తమ సిబ్బందితో కలిసి అన్ని వైద్య పరీక్షలను నిర్వహించారు దీనిలో కలెక్టర్ కార్యాలయం చెందిన అధికారులు, ఉద్యోగులు కూడా ఉన్నారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎవరు ఏ వృత్తిలో ఉన్న ఆరోగ్య పరిరక్షణ అనేది ముఖ్యమని ఇవాళ కలెక్టర్ కార్యాలయంలో ఉద్యోగులకు ప్రత్యేకంగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసిన రోటరీ క్లబ్ ను అధ్యక్షులు పలువుల నాగేశ్వర రావు కలెక్టర్ అభినందించారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు క్లబ్ నుండి 8హనుమంతు మరెన్నో ఆశిస్తున్నామన్నారు. రోటరీ క్లబ్ ప్రజాసేవలో సఫలీకృతం అయినందుకు అభినందనలు తెలియజేశారు. రోటరీ 3150 గవర్నర్ నామిని శ్రీ హరిహర ప్రసాద్ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ఒక అగరగాని సేవా సంస్థగా రోటరీ క్లబ్ అందిస్తున్న సేవా కార్యక్రమాలను ప్రస్తావించారు. పల్స్ పోలియో నిర్వహణలో రోటరీ క్లబ్ ప్రపంచంలోనే అగ్ర స్థానంలో ఉందని అన్నారు.

# స్వర్ణగిరి శోభాయమానంగా శ్రీవారి వసంతోత్సవం

**భువనగిరి జిల్లా బ్యూరో**

విశ్వేశ్వరుడైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి మరియు సుగంధ భరిత పుష్పమాలలతో అలంకరించి అర్చక స్వాములు స్వామివారి నిత్య కళ్యాణ మహెూత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేదమంత్రాలతో మంగళ ధ్వనుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు.భక్తులు శ్రీ స్వామివారి కల్యాణ మహెూత్సవాన్ని తిలకించి ఆనంద పరవశులైనారు. ప్రతిరోజు స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి అన్న ప్రసాద వితరణలో భాగంగా సుమారు 5000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 6:30 కు ఆదిమధ్యాంతరహితుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య శ్రీ స్వామివారి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు.తిరువీధి ఉత్సవ సేవ అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి



వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు. అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో శ్రీ స్వామివారిని అర్చించి కర్పూర మంగళహారతులు సమర్పించారు.భక్తులు నయనానందకరంగా శ్రీవారినీ దర్శించుకున్నారు.స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రంలో శనివారం సందర్భంగా జల నారాయణ స్వామి వారికి మంగళహారతులు సమర్పించారు.స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు.

# కార్యకర్తలకు అండ

## పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



తుర్కపల్లి, మేజర్‌న్యూస్ : కార్యకర్తలకు అండగా ఉండి ఆదుకుంటామని, కార్యకర్తలు ఎవరు ధైర్య పడవ వద్దని ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్య గౌడ్ అన్నారు. శనివారం తుర్కపల్లి మండలంలో పలు కుటుంబాలను ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్య గౌడ్ పరామర్శించారు. పెద్దతండ గ్రామంలో మోతి లాల్, గొల్లగూడెం గ్రామంలో దేశ పాండే బాలయ్య, నాగాయపల్లి తండాలో స్వామి నాయక్, బిల్యానాయక్ తండాకు చెందిన భూక్య గోవింద్‌లు ఇటీవల మరణించడంతో వారి కుటుంబాలను పరామర్శించి, ఆ కుటుంబ సభ్యులకు 5000 రూపాయల చొప్పున ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పూర్వ వైభవం వస్తుందని కార్యకర్తలు ఎవరు అధైర్య పడవద్దని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు కల్లూరి రామచంద్రారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ భూక్యా సుశీల రవీందర్ నాయక్, మాజీ ఎంపీటీసీలు పలుగుల నవీన్ కుమార్, ఏషా బోయిన రాజయ్య, బద్దు నాయక్, నరసింహారెడ్డి, రాజేష్ నాయక్, సాగర్ల పరమేష్ యాదవ్, ఎండి రహమత్ షరీఫ్, బిచ్చు నాయక్, హరి నాయక్, లచ్చిరాం, భాస్కర్, నల్ల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# డిఫెన్స్ అకాడమీ సేవలు అద్భుతం

## ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, బీసీ కమిషన్ రాష్ట్ర మాజీ చైర్మన్ వకులాభరణం కృష్ణమోహన్



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్టలో నూతనంగా ఏర్పాటు చేసిన హైదరాబాద్ డిఫెన్స్ అకాడమీ సేవలు అద్భుతంగా ఉన్నాయని మంచి ఆహ్లాదకరమైన వాతావరణంలో ఈ డిఫెన్స్ అకాడమీ ఏర్పాటు చేయడం అభినందనీయమని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే, బీసీ కమిషన్ రాష్ట్ర మాజీ చైర్మన్ వకులాభరణం కృష్ణమోహన్ అన్నారు. శనివారం యాదగిరిగుట్ట పట్టణంలోని హైదరాబాద్ డిఫెన్స్ అకాడమీ సంస్థ ఆవరణలో ఆ విద్యాసంస్థ నూతన విద్యార్థులకు ఫ్రెషర్స్ డే కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో వారు మాట్లాడుతూ యాదగిరిగుట్టలో డిఫెన్స్ అకాడమీ ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. డిఫెన్స్ అకాడమీ చైర్మన్ రాజ్ కుమార్ నిబద్ధతతో విద్యార్థులను తీర్చిదిద్దుతూ వారికి నాణ్యమైన విద్యను అందిస్తున్నారని అభినందించారు. దేశానికి సేవ చేసే జవాన్లను అందించే ఇలాంటి సంస్థలను ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఈ డిఫెన్స్ అకాడమీలో కోచింగ్ తీసుకున్న విద్యార్థులు భవిష్యత్తులో దేశ సేవకు ఉపయోగపడతారని అన్నారు. ఈ డిఫెన్స్ అకాడమీకి తాము అన్ని విధాలుగా అండదండలు అందిస్తామని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులు నిర్వహించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థులు సెల్ఫ్ డిఫెన్స్ కోసం ప్రదర్శించిన కరాటే ఇతర కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. అనంతరం ప్రభుత్వ బీర్ల ఐలయ్యను, బీసీ కమిషన్ రాష్ట్ర మాజీ చైర్మన్ కృష్ణమోహన్‌ను డిఫెన్స్ అకాడమీ చైర్మన్ రాజ్ కుమార్ శాలువాలతో సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు చీర శ్రీశైలం, గుండ్లపల్లి భరత్ గౌడ్, ఎరుకల హేమేందర్ గౌడ్, కల్లేపల్లి శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# కొత్తపల్లి గ్రామం వద్ద కారు, బైక్ ఢీ









హాలియా, మేజర్‌న్యూస్ : రంగుండ్ల గ్రామానికి చెందిన పాశం లక్ష్మీకాంత్ రెడ్డి తన గ్రామంలో అన్నప్రాసన కార్యక్రమానికి గుంటూరు జిల్లా గురజాలకు చెందిన మోరం నాగేశ్వరరావు, ఆయన భార్య లక్ష్మీ పర్వతి, కుమారుడు అభిరామ్‌లు హాజరై వీరు పల్సర్ బైక్ (ఏపి 39 డిజే 6614)పై కార్యక్రమానికి వచ్చారు. కార్యక్రమం అనంతరం, అదే రోజు సాయంత్రం తమ స్వగ్రామానికి తిరుగు ప్రయాణమైన సమయంలో, సుమారు 5 గంటల ప్రాంతంలో కో-ఆపరేటివ్ ఆఫీస్ సమీపంలో (కోతపల్లి గ్రామ అవుట్ స్కర్ట్స్ వద్ద జాతీయ రహదారి నం.565 పై), ఎదురుగా హాలియ నుండి సాగర్ దిశగా వేగంగా వస్తున్న కారు (టిఎస్ 30 జె 4768) బైక్‌ను ఎదురెల్లి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో మోరం నాగేశ్వరరావు కుటుంబ సభ్యులు తీవ్రంగా గాయపడి అపస్మారక స్థితిలోకి వెళ్లారు. స్థానికుడు ఈ విషయాన్ని ఫోన్ ద్వారా పాశం లక్ష్మీకాంత్ రెడ్డికి సమాచారం అందించారు. వెంటనే ఆయన, కుటుంబ సభ్యులు సంఘటన స్థలానికి చేరుకొని గాయపడిన వారిని వెంటనే సాగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ప్రాథమిక విచారణలో, ప్రమాదం జరిగిన కారు డ్రైవర్‌ను బుడ్డి వెంకటేష్, గాంధమల్ల గ్రామానికి చెందిన వాడిగా గుర్తించారు. అతను అతివేగంగా, అజాగ్రత్తగా వాహనం నడిపిన కారణంగా ఈ ప్రమాదం జరిగింది. ఎస్ఐ సాయి ప్రశాంత్ ఈ సంఘటనపై కేసు నమోదు చేసి, దర్యాప్తు కొనసాగుతోంది.

# దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి

గరిడేపల్లి, మేజర్‌న్యూస్ : కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక,కర్షక వ్యతిరే క విధానాలకు నిరనగా ఈ నెల 9వ తేదీన దేశవ్యాప్తంగా ఉన్న అన్ని కార్మిక సంఘాలు, రైతు సంఘాల ఆధ్వర్యంలో జరుగుతున్నటువంటి సార్వత్రిక సమ్మెను మండలంలో విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు షేక్ యాకూబ్‌లు కార్మికులను, రైతులను, ప్రజలను కోరారు.శనివారం మండల కేంద్రంలోని ఎమ్మెస్ భవన్‌లో టిడిపి మండల అధ్యక్షులు కీసర నాగయ్య అధ్యక్షతన జరిగిన ప్రజాసంఘాల సమావేశంలో వారు మాట్లాడారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం రెండవ సారి అధికారంలోకి వచ్చిన తరువాత మతత్వ ఏజెండాను అమలు చేస్తూ , దేశ సంపదను దోచిపెడుతూ, పెట్టుబడిదారులకు లాభం జరిగే విధంగా పరిపాలన చేస్తూ, కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను కూడా పార్లమెంట్‌లో తమకున్న బలంతో ఆ చట్టాలను రద్దు చేస్తూ కార్మికులను వీధినపడేలా చేస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం ఎరువుల ధరలను పెంచుతూ దానికి అనుగుణంగా ధాన్యం ధరలను పెంచకపోవడం వలన గిట్టుబాటు ధర రాక , పెట్టిన పెట్టుబడులు రాక ఆత్మహత్యలు చేసుకుంటు న్నారన్నారు.కార్యక్ర మంలో సిపిఐ మండల కార్యదర్శి కడియాల అప్పయ్య, సిపిఎం మండల కమిటీ సభ్యులు దోసపాటి భిక్షం,బొల్లేపల్లి శ్రీనివాస్, మండల ఏఐటి యూసి అధ్యక్షులు బెజ్జం రమేష్ ,ఏఐవైఎఫ్ మండల అధ్యక్షులు పంగ సైదులు, మండల కార్యవర్గ సభ్యులు కుందూరు వెంకటరెడ్డి, ప్రధాని సైదులు పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదంలో కాంగ్రెస్ కార్యకర్త శ్రీనివాస్ మృతి బాధాకరం

## – శ్రీనివాస్ కుటుంబానికి అండగా ఉంటా

## – రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్‌మార్‌రెడ్డి



హుజూర్‌నగర్, మేజర్‌న్యూస్ ః నియోజకవర్గ పరిధిలోని మఠంపల్లి మండలం చెన్నాయిపాలెం గ్రామానికి చెందిన కాంగ్రె స్ పార్టీ కార్యకర్త అయిన కుర్రి శ్రీనివాస్ శుక్రవారం హైదరాబాద్‌లోని ఎల్‌బీ స్టేడియంలో జరిగిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశానికి హజరై స్వగ్రామానికి తిరుగు ప్రయాణంలో దురదృష్ట వశాత్తు జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం బాధాకరమని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు.శనివారం మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నకిరేకల్ ప్రభుత్వ హాస్పటల్‌కు చేరుకుని శ్రీనివాస్ మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ శ్రీనివాస్ కుటుంబానికి తక్షణ సహాయం కింద రూ.10 లక్షలను అందచేశారు. శ్రీనివాస్ పిల్లల చదువుకు కోసం, భార్యకు ఉద్యోగ అవకాశం కోసం ప్రభుత్వం నుండి పూర్తి సహకారం అందిస్తామని మంత్రి ఉత్తమ్ తెలియజేశారు.

# గుంతమయంగా మారిన ప్రధాన రహదారి

## – ఇబ్బందులకు గురవుతున్న వాహనదారులు, ప్రజలు

## – పట్టించుకోని ఆర్‌అండ్‌బి అధికారులు



చింతలపాలెం, మేజర్‌న్యూస్ ః మండల కేంద్రంలోని ప్రధాన రహదారి గుంతలమయంగా మారడంతో వాహనదారులు, ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని స్థానికులు అమిత్, రియాజ్, వెంకటేశ్వర్లు, మోర్తాల నాగిరెడ్డిలు పేర్కొన్నారు. శనివారం ప్రధాన రహదారిపై ఏర్పడిన గుంతలను వారు పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల కురుస్తున్న వర్షాలకు, అధిక లోడ్‌లతో వెళ్లున్న సిమెంట్ లారీలతో రహదారి గుంతలమయంగా మారిందన్నారు. మండల కేంద్రంలో ఉన్న సిమెంట్ పరిశ్రమ యజమాన్యం, ఆర్‌అండ్‌బి అధికారులు తక్షణమే స్పందించి ప్రధాన రహదారిపై ఏర్పడిన గుంతలను పూడ్చివేసి వాహదారులు, రైతులు, ప్రజల ఇబ్బందులను తీర్చాలని వారు కోరారు.

# పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలి

## – ఈర్ల రాహుల్

భువనగిరి జిల్లా బ్యూరో




తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగ సమస్యలను పట్టించుకోని రాష్ట్ర ప్రభుత్వంను ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెండింగ్లో ఉన్నటువంటి 8000 కోట్ల స్కాలర్షిప్స్‌ను, ఫీజు రీయింబర్స్ మెంట్‌ను వెంటనే విడుదల చేయాలనీ ఈర్ల రాహుల్ ఎస్ఎఫ్ఐ భువనగిరి పట్టణ కార్యదర్శి విమర్శించినారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ విద్య రంగ సమస్యలను తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడంలేదని ఎస్ఎఫ్ఐ భువనగిరి పట్టణ కార్యదర్శి ఈర్ల రాహుల్ అన్నారు. శనివారం స్థానిక ప్రిన్స్ చౌరస్తా వద్ద విద్యార్థులతో నిరసన కార్యక్రమంలో ఈ సందర్భంగా ఈర్ల రాహుల్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మూడు సంవత్సరాల నుండి పెండింగ్లో ఉన్నటువంటి 8000 కోట్ల స్కాలర్షిప్స్, ఫీజు రీయింబర్స్ మెంట్ వెంటనే విడుదల చేయాలి అన్నారు. పేద మధ్య తరగతి కుటుంబాల విద్యార్థులు స్కాలర్షిప్స్ ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదల కాకపోవడంతో సర్టిఫికెట్లు తీసుకుందామంటే ప్రైవేటు కాలేజీ యజమాన్యాలు ఇవ్వడం లేదన్నారు. ప్రభుత్వం నుంచి వచ్చే బకాయిలు రాకపోవడంతో విద్యార్థుల దగ్గర సొంత డబ్బులు వసూలు చేస్తున్నారన్నా రు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి ఎస్సీ, ఎస్టి, బిసి,మైనార్టీ, గురుకులాలకు అలాగే ఎస్ఎంహెచ్ కాలేజీ హాస్టల్స్‌కు సొంత భవనలు లేకపోవడంతో విద్యార్థులు అద్దె భవనాల్లో ఉంటూ తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారన్నారు విద్యార్థులకు సరైన మౌలిక సదుపాయాలు లేకపోవడంతో అద్దె భవనాల్లో ఉంటూ చదువుకుంటున్నారన్నారు అలాగే తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ విద్యా సంస్థలలో చదువుకునే విద్యార్థులకు టాయిలెట్స్ మరుగుదొడ్ల తరగతి గదులలో ఫ్యాన్స్ లైట్స్ త్రాగునీరు వంట గదులు లేక తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు దగ్గరికి వస్తున్న కూడా రాష్ట్రంలో విద్య రంగ సమస్యలను పట్టించుకోకుండా ప్రభుత్వ విద్య రంగాన్ని భ్రష్టు పట్టిస్తూ రాష్ట్రంలో ప్రైవేట్ కార్పొరేటు విద్యాసంస్థలకు విచ్చలవిడిగా అనుమతులు ఇస్తూ కొమ్ము కాస్తుంది అన్నారు. ఇప్పటికైనా రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రభుత్వ విద్యా రంగా సమస్యలను పరిష్కరించి విద్యార్థులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలవాలి అన్నారు లేదంటే రాబేయే రోజులలో రాష్ట్రవ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరించారు .ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు కరట్లపల్లి భవాని శంకర్, పట్టణ సహాయ కార్యదర్శు సతీష్, నాయకులు సంతోష్, అభిషేక్, కార్తీక్, తిలక్, రాంచరన్, యెషవంత్, ఏలేశ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు కష్టపడి చదవాలి

## – ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

## – హైదరాబాద్ డిఫెన్స్ అకాడమీలో

## – ఫ్రెషర్స్ డే, హాజరైన ప్రముఖులు



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట పట్టణంలోని హైదరాబాద్ డిఫెన్స్ అకాడమీలో శనివారం ఘనంగా ఫ్రెషర్స్ డే నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య తోపాటు ప్రముఖులు హాజరయ్యారు. తెలంగాణ స్టేట్ బీసీ కమిషన్ ఫార్మర్ చైర్మన్ వకుళాభరణం కృష్ణ మోహన్ రావు, ప్రముఖ బిజినెస్ కోచ్ వేణు కళ్యాణ్, ఎన్సిసి కమాండర్ శశిర కుమార్ దాస్, భువనగిరి పార్లమెంట్ కాంటెస్టెడ్ ఎంపీ క్యామ మల్లేశం హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన నిర్వహించి వందేమాతరం గీత ఆలాపన చేశారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి భవిష్యత్తును ఉజ్వలంగా తీర్చిదిద్దుకోవాలని కోరారు. యాదగిరిగుట్టలో డిఫెన్స్ అకాడమీ నెలకొల్పడం చాలా సంతోషంగా ఉందని ఈ డిఫెన్స్ అకాడమీ ద్వారా దేశానికి సేవ చేసే భాగ్యం యాదగిరిగుట్ట వాసులకు లభించడం అదృష్టంగా భావించొచ్చు అన్నారు. డిఫెన్స్ అకాడమీ ద్వారా విద్యార్థులకు క్రమశిక్షణ అలవాటు పడుతుందని అంతేకాక దేశసేవ చేయడానికి ఇదొక సరైనటువంటి మార్గమని అన్నారు. ఈ సందర్భంగా డిఫెన్స్ అకాడమీ చైర్మన్ రాజు కుమార్‌ని అభినందించారు. అనంతరం ప్రముఖులు మాట్లాడుతూ యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి వారి సన్నిధిలో డిఫెన్స్ అకాడమీ నెలకొల్పడం సంతోషదాయకమన్నారు. జీవితంలో స్థిరపడటంతో పాటు దేశసేవ చేసే అదృష్టం డిఫెన్స్ అకాడమీ ద్వారా పొందవచ్చని అన్నారు. ఎన్సిసి కమాండర్ శశిర్ కుమార్ దాస్. ఈ సందర్భంగా హాజరైన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శ్రీశైలం, నాయకులు గుండ్లపల్లి భరత్ హేమేందర్, డిఫెన్స్ అకాడమీ అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

# త్యాగానికి ప్రతీక మొహర్రం

## – బర్రె జహంగీర్



భువనగిరి జిల్లా బ్యూరో

త్యాగానికి ప్రతీక మొహర్రం అని బర్రె జహంగీర్ మాజీ మున్సిపల్ చైర్మన్, కాంగ్రెస్ నాయకులు అన్నారు. శనివారం మొహర్రం (పీర్ల పండుగ)సందర్భంగా భువనగిరి మున్సిపల్ పట్టణంలోని భార - ఇమామ్ తోపాటు వివిధ అషూర్ కానాలలో ఏర్పాటు చేసిన పీర్లకు దట్టీలు కట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండుగలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో కాకుండా ప్రస్తుతం రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీలను భగవంతుని ఆశీస్సులతో ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు ఉన్నా ఒక్కొక్కటి తూచా తప్పకుండా అమలు చేస్తున్న ప్రభుత్వం అన్ని మతాలకు సమప్రాధాన్యం ఇస్తున్నదని ఆయన అన్నారు. జిల్లాలోని భువనగిరి పట్టణంలోని అన్ని వర్గాలకు చెందిన ప్రజలంతా సుఖ సంతోషాలతో మతసామరస్యంతో సోదర భావంతో శాంతియుతంగా కలిసిమెలిసి ఉండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో హీరేకార్ శ్రీనివాస్,పిట్టల బాలరాజ్, ఎండి సలావుద్దీన్, సయ్యద్ ముల్తానిషా, కాల్య నాగరాజ్, సోమ రవీందర్ రెడ్డి, ఎండి అక్బర్,బోయిని బాలయ్య, కమ్మ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# చేపల వేట నిషేధం



## మత్స్యశాఖ సహాయ సంచాలకులు చరిత

నల్గొండ, మేజర్‌న్యూస్ : చేపల ప్రత్యుత్పత్తి కారణంగా నాగార్జునసాగర్ రిజర్వాయర్, దిగువ ప్రాంతం, వాడపల్లి వరకు ఈనెల 1 నుండి ఆగస్టు 31 వరకు చేపల వేటను నిషేధించినట్లు జిల్లా మత్స్యశాఖ సహాయ సంచాలకులు చరిత ఒక ప్రకటనలో తెలిపారు. అందువల్ల మత్స్యకారులు ఈ నెల 1 నుండి ఆగస్టు 31 వరకు పైన పేర్కొన్న నిర్దేశిత ప్రాంతంలో చేపల వేట చేయరాదని, ఒకవేళ ఎవరైనా ప్రభుత్వ ఆదేశాలను ఉల్లంఘించి చేపల వేట కొనసాగించినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

# పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటుతున్న ఎన్నారై

## కుంభం శ్రీనివాసరెడ్డి ప్రీతి



నల్గొండ, మేజర్‌న్యూస్ : పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమం సందర్భంగా శనివారం గట్టుపల్ మండలం అంతంపేట గ్రామం సోమరాజు కూడా సోమేశ్వరాలయంలో ఇందుర్తి గ్రామానికి చెందిన ఎన్నారై కుంభం శ్రీనివాస్ రెడ్డి ప్రీతి సోమేశ్వరాలయంలో పూజలు నిర్వహించి తదనంతరం పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన పెద్దలు, టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్షులు గార్లపాటి కృష్ణారెడ్డి, పూసపాటి శంకరప్ప, జనగాం వెంకటయ్య రాచమల్ల వెంకటరెడ్డి సిర్రపు శేఖర్ రెడ్డి గుడి చైర్మన్ భుజంగం వీరమల్ల అశోక్ మాతంగి నరేందర్ గూడపు జలంధర్ తదితరులు పాల్గొన్నారు.

# చివరి శ్వాస వరకు పేదల కోసం పనిచేసిన మొహమ్మద్ బిన్ సయీద్

మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : చివరి శ్వాస వరకు పేదల కోసం మొహమ్మద్ బీన్ సయిాద్ పనిచేశారని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ అన్నారు. శనివారం స్థానిక సిపిఎం కార్యాలయంలో సిపిఎం జిల్లా నాయకులు సిఐటియు నాయకుడు మహమ్మద్ బిన్ సయిాద్ ఐదవ వర్ధంతి నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుడిగా పనిచేసిన మహమ్మద్ బిన్ సయిాద్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం అనేక రాజీలేని పోరాటాలు చేశారని చెప్పారు. దానితో అతడు కార్మిక నాయకులుగా ఎదిగారని చెప్పారు. నిత్యం కార్మికుల సంక్షేమం వారి హక్కుల సాధన కోసం వారి సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు చేశారని గుర్తు చేశారు. కార్మికులను పేద ప్రజలను అంటిపెట్టుకొని వారి అభ్యున్నతి కోసం పాటుపడాలని తెలిపారు. ఆయన ఆశయ సాధన కోసం కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ఆయన మరణంతో కార్మిక లోకానికి తీరని లోటు జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. మహమ్మద్ బిన్ సయిాద్ చూపిన ఉద్యమ స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని ప్రజా ఉద్యమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి రవి నాయక్, టూ టౌన్ కార్యదర్శి భావండ్ల పాండు, సిపిఎం జిల్లా నాయకులు రెమీడాల పరుశురాములు, హమాలి వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు తిరుపతి రామ్మూర్తి, కోడిరెక్క మల్లయ్య, బిఎం నాయుడు, దేవయ్య, పాదూరి గోవర్ధన, వాడపల్లి రమేష్, గుణగంటి రామచంద్ర, మాధవ రెడ్డి, మంద రాజు, ఉన్నాం వెంకటేశ్వర్లు, అరుణ, పులమ్మా, నజీర్, గోవర్దన్ రెడ్డి, భాష తదితరులు పాల్గొన్నారు.

